# పాపం చేయకపోవడానికి 35 కారణాలు

(35 Reasons Not to Sin)


రచయిత

**జిమ్ ఎలీఫ్**

(Jim Eliff)

**35 Reasons not to sin**

**© 1992 by Jim Elliff**

**Translation © 2010 by Corner Stone Telugu Fellowship**

**ఈ పుస్తకాన్ని వాణిజ్యపరంగా పంపిణి చేయాలనుకొన్నావారు మా లిఖిత పూర్వక అనుమతిని తప్పక తీసుకోవాలి.**

**ఉచిత పంపిణి కొకు మా అనుమతి తీసుకొనవనవసరత లేదు.**

1. ఎందుకంటే ఒక చిన్న పాపం ఎక్కువ పాపానికి దారి తీస్తుంది.

2.ఎందుకంటే నా పాపం దేవుని క్రమశిక్షణను ఆహ్వానిస్తుంది.

3. ఎందుకంటే పాపంలో గడిపిన సమయం సదాకాలం వ్యర్థం.

4. ఎందుకంటే నా పాపం ఎన్నడూ నన్ను ప్రేమించిన దేవున్ని సంతోషపెట్టదు గాని దు:ఖ పెడుతుంది.

5. ఎందుకంటే నా పాపం నా ఆత్మీయ నాయకుల మీద అధిక భారాన్ని మోపుతుంది.

6. ఎందుకంటే నా పాపం ఎల్లప్పుడూ నా హృదయానికి వేధన తెస్తుంది.

7. ఎందుకంటే నేను చేయకూడనిది నేను చేస్తున్నాను.

8. ఎందుకంటే నా పాపం ఎల్లప్పుడూ నేను ఉండగలిగే దాని కంటే నన్ను తక్కువ చేస్తుంది.

9. ఎందుకంటే నా పాపం వలన తలెత్తే పరిణామాలకు నా కుటుంబంతో సహా ఇతరులు శ్రమపడుతారు.

10. ఎందుకంటే నా పాపం భక్తిపరులను బాధ పెడుతుంది.

11. ఎందుకంటే నా పాపం దేవుని శత్రువులు సంతోషించునట్లు చేస్తుంది.

12. ఎందుకంటే నేను నిజానికి కోల్పోయినప్పుడు పొందానని నమ్మేలా పాపం నన్ను మోసం చేస్తుంది.

13. ఎందుకంటే పాపం నన్ను ఆధ్యాత్మిక నాయకత్వానికి అర్హున్ని కాకుండా చేస్తుంది.

14. ఎందుకంటే నా పాపం తెస్తుందనుకొన్న ప్రయోజనాలు ఎన్నడూ అవిధేయత ఫలితాలను మించవు.

15. ఎందుకంటే నా పాపం విషయంలో మారుమనస్సు పొందడం భాదతో కూడిన ప్రక్రియ. అయినా నేను మారుమనస్సు పొందాలి.

16. ఎందుకంటే పాపం శాశ్వత నష్టంతో అతి కొద్ది సుఖాన్నిస్తుంది.

17. ఎందుకంటే నా పాపం ఇతరులు పాపం చేయడానికి ప్రభావితం చేయవచ్చును.

18. ఎందుకంటే నా పాపం క్రీస్తును తెలుసుకోవడం నుండి ఇతరులను దూరంగా ఉంచవచ్చును.

19. ఎందుకంటే నా పాపాన్ని తొలగించే ఉద్దేశం కోసం క్రీస్తు మరణించిన సిలువను పాపం తేలిక చేస్తుంది.

20. ఎందుకంటే ఒకే సమయంలో పాపం చేసి పరిశుద్ధాత్మను వెంబడించడం అసాధ్యం.

21. ఎందుకంటే దేవుడు తమ పాపాలను ఆనందించే వారి ప్రార్థనలను వినవద్దని ఎన్నుకొన్నాడు.

22. ఎందుకంటే నా పాపం నా కీర్తిని అపహరిస్తుంది మరియు నా సాక్ష్యాన్ని కొల్లగొడుతుంది.

23. ఎందుకంటే నేను అలాంటి పాపాల వలన నాశనమవ్వడం కంటే ఇతరుల పట్టుదల ఒక్కసారే నాశనమైతుంది.

24. ఎందుకంటే పరలోకం మరియు నరక నివాసులు ఈ పాపం యొక్క మూర్ఖత్వానికి సాక్ష్యమిస్తారు.

25. ఎందుకంటే పాపం, దోషారోపణ మనస్సును మరియు శరీరాన్ని నష్టపరచవచ్చును.

26. ఎందుకంటే పాపంతో కలిసిన సేవ దేవుని సంగతులను రుచి లేకుండా చేస్తాయి

27. ఎందుకంటే పాపం వలన ఎదుర్కొనే శ్రమల్లో సంతోషం లేక బహుమానం లేదు గాని నీతి కోసం ఎదుర్కొనే శ్రమల్లో ఆ రెండున్నాయి.

28. ఎందుకంటే నా పాపం లోకంతో వ్యభిచారం.

29. ఎందుకంటే నేను క్షమించబడినప్పటికి, నేను తీర్పు సింహాసనం వద్ద ఈ పాపాన్ని సమీక్షించినప్పుడు నిత్యత్వ బహుమానాలను పొందుకోవడం లేక కోల్పోవడం జరుగుతుంది.

30. ఎందుకంటే నా పాపానికొచ్చే క్రమశిక్షణ ఎంత తీవ్రతరమో నాకు సమయానికంటే ముందెన్నడూ తెలియదు.

31. ఎందుకంటే నా పాపం తప్పిపోయిన స్థితికి ఒక సూచన.

32. ఎందుకంటే పాపం చేయడం క్రీస్తును ప్రేమించకపోవడమే.

33. ఎందుకంటే ఈ పాపాన్ని తిరస్కరించడానికి చూపే నా అయిష్టత ఇప్పుడు నేను నమ్మిన దాని కంటే ఎక్కువనే నా మీద పాపానికి అధికారానిస్తుంది.

34. ఎందుకంటే దేవుడు పాపానికిచ్చే తీర్పులో మరియు దేవుడు పాపాన్ని మంచి ఉపయోగానికి త్రిప్పడంలో మాత్రమే పాపం దేవున్ని మహిమపరుస్తుంది తప్ప మరెన్నడూ కాదు. ఎందుకంటే పాపానికి స్వతహాగా ఎలాంటి విలువ లేదు.

35. ఎందుకంటే దేవుడు నా జీవితానికి ప్రభువుగా ఉంటాడని నేను వాగ్ధానం చేశాను

**మీ హక్కులను విడిచిపెట్టండి**
**పాపాన్ని తిరస్కరించండి**
**మనస్సును పునరుద్ధరించండి**
**దేవుని మీద ఆధారపడండి**